హమారా వరంగల్

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 12

ఆదివారం 29 నవంబర్ 2026

కాకతీయుల గడ్డపై గవర్నర్‌కు ఘన స్వాగతం..

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ



3 లో..

ఓబీసీ కులగణనతోనే సామాజిక న్యాయం సాధ్యం

జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలి: మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్



హమారా వరంగల్ । న్యూఢిల్లీ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఓబీసీ కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బీసీలకు న్యాయం చేయాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆల్ ఇండియా ఓబీసీ కులగణన కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబీసీ మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది బీసీ నాయకులు, ప్రతినిధులు ఓబీసీ కులగణన డిమాండ్‌తో ఈ మహాసభకు తరలివచ్చారని తెలిపారు. తొలుత సభ నిర్వహణకు పోలీసులు అనుమతి నిరాకరించగా, కోఆర్డినేషన్ కమిటీ సభ్యుల నిరసన అనంతరం అనుమతి లభించిందని పేర్కొన్నారు.బ్రిటిష్ పాలన కాలంలోనే దేశంలో కులగణన జరిగిందని, స్వాతంత్ర్యం అనంతరం గత ఆరు దశాబ్దాలుగా పాలించిన ప్రభుత్వాలు ఓబీసీ కులగణనను నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం జనగణన కోసం సుమారు రూ. 11,700 కోట్లు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, అదే ప్రక్రియలో ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయిస్తే అదనపు ఖర్చు లేకుండానే కులగణన సాధ్యమవుతుందని వివరించారు.దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలలో ఓబీసీ కులగణనకు అనుకూలంగా తీర్మానాలు చేయాలని ఆయన కోరారు. సరైన కులగణన గణాంకాలు అందుబాటులో లేకపోవడం వల్ల కొన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లకు సంబంధించిన నిర్ణయాలు న్యాయపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. శాస్త్రీయమైన, పారదర్శకమైన కులగణన ద్వారానే జనాభా నిష్పత్తి ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సైతం ఓబీసీ కులగణన ఆవశ్యకతను ప్రస్తావించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జనగణనలో ఓబీసీ కులగణనను చేర్చాలని, ఎస్సీ, ఎస్టీల తరహాలో బీసీల కులాల వారీగా జనాభా వివరాలను సేకరించాలని డిమాండ్ చేశారు. ఓబీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించాలని శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయపడ్డారు. బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు.బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా వారి అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓబీసీ కులగణనకు మద్దతు తెలిపే రాజకీయ పార్టీలకు బీసీ సమాజం అండగా నిలుస్తుందని, ఈ డిమాండ్‌ను విస్మరించే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన సమాధానం చెబుతుందని పేర్కొన్నారు.కులగణన ద్వారా వెలుగులోకి వచ్చే వాస్తవ గణాంకాల ఆధారంగా విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో సముచిత అవకాశాలు కల్పించినప్పుడే సామాజిక అసమానతలు తొలగి సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.ఈ మహాసభలో ఎంపీ విల్సన్, ప్రొఫెసర్ సూరజ్ మండల్, ఆల్ ఇండియా ఓబీసీ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, రత్న సభాపతి, యోగేంద్ర సింగ్ యాదవ్, బాలరాజ్, ధర్మేందర్ కుష్వా, విజయ్ వడేకర్, అనిల్ జైన్, రాజేంద్ర గౌతమ్ పాల్, రంగయ్య, నవీన్, ఉమేష్ కొర్ర, నవీన్ ఆచార్య, రామచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ చరిత్రను

భావితరాలకు తెలియజేయాలి



హమారా వరంగల్ । కరీంనగర్

అలుగునూరు: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, ప్రజల పోరాటాలు, ఉద్యమకారుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు.నవంబర్ 29న కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ బహిరంగ సభ ఏర్పాట్లపై వారు మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, యువత, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు.2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను వివరించారని నాయకులు గుర్తుచేశారు. 2004 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు హామీతో కాంగ్రెస్ పార్టీ టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ అమలులో జాప్యం చేసిందని విమర్శించారు. 2006లో కేసీఆర్ తన పదవికి రాజీనామా చేసి కరీంనగర్ ఉప ఎన్నికను ఎదుర్కొన్న సమయంలో ప్రజలు ఘన విజయాన్ని అందించి తెలంగాణ ఉద్యమానికి తమ మద్దతు ప్రకటించారని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయడంతో ఉద్యమం మరింత ఉధృతమైందని తెలిపారు.2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపుగా మారిందని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములయ్యారని, ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా విద్యార్థుల పోరాటం సహా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతమయ్యాయని వివరించారు.

ఉద్యమ ఒత్తిడితో 2009 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిందని, అనంతరం డిసెంబర్ 23న కేంద్రం వెనక్కి తగ్గడం తెలంగాణ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసిందని నాయకులు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఒక్కరోజులో జరిగిన పరిణామం కాదని, దశాబ్దాల పోరాటం, విద్యార్థుల ఉద్యమాలు, ప్రజల భాగస్వామ్యం, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, కేసీఆర్ నాయకత్వంలో సాగిన నిరంతర ఉద్యమ ఫలితమని వారు వివరించారు.ప్రస్తుత యువతకు తెలంగాణ ఉద్యమ చరిత్ర, దీక్షా దివస్ ప్రాధాన్యత, రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలోని కీలక పరిణామాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దీక్షా దివస్ కార్యక్రమాలు కేవలం రాజకీయ సభలుగా కాకుండా తెలంగాణ చరిత్రను భావితరాలకు పరిచయం చేసే వేదికలుగా నిలవాలని పేర్కొన్నారు.అలుగునూరులో నిర్వహించే దీక్షా దివస్ బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, యువత, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు సర్దార్ రవీందర్ సింగ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, బండ శ్రీనివాస్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు, చల్మెడ లక్ష్మి నర్సింహారావు, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

డీలిమిటేషన్‌పై తెలంగాణ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత: కేటీఆర్

దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటరీ ప్రాతినిధ్యం తగ్గకూడదు

తెలంగాణ ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా చేపడుతున్న డీలిమిటేషన్ ప్రక్రియకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

హమారా వరంగల్ । హైదరాబాద్



పార్లమెంట్‌లో దక్షిణ భారత రాష్ట్రాలకు ప్రస్తుతం ఉన్న 24 శాతం ప్రాతినిధ్య వాటాను యథాతథంగా కొనసాగించాలని బీఆర్ఎస్ మొదటి నుంచి డిమాండ్ చేస్తోందని తెలిపారు. తెలంగాణకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించేది లేదని పేర్కొన్నారు.రాష్ట్రాల మధ్య పార్లమెంటరీ ప్రాతినిధ్య నిష్పత్తిని 2051 వరకు మార్చకుండా రక్షణ కల్పిస్తూ, ఎంపీ స్థానాలను 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన తమ ప్రధాన ఆందోళనకు పరిష్కారం చూపుతోందని కేటీఆర్ వెల్లడించారు.ఈ ప్రతిపాదనతో తెలంగాణలో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుంచి 26కు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఈ ప్రతిపాదనకు అనుకూలంగా ఓటు వేయనున్నారని స్పష్టం చేశారు.మహిళా రిజర్వేషన్లకు బీఆర్ఎస్ ఎప్పుడూ మద్దతుగా నిలుస్తోందని, వాటి అమలుపై పార్టీ కట్టుబడి ఉందని కేటీఆర్ తెలిపారు

హైదరాబాద్‌లో పేదల సొంతింటి కలకు సాకారం.. కౌకూర్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

హైదరాబాద్: పట్టణ పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కౌకూర్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, హౌసింగ్ ఎండీ గౌతమ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధిదారుల చేతుల మీదుగానే భూమిపూజ నిర్వహించడం విశేషం.అనంతరం నిర్వహించిన సభలో ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా ఫ్లాట్ల కేటాయింపు చేపట్టి 480 మంది లబ్ధిదారులకు అలాట్‌మెంట్ పత్రాలను అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మేడ్చల్--మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టడం ఇదే తొలిసారి అని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ నిర్ణయం కొత్త ఆశలు కల్పించింది.ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరగాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.పేదల ముఖాల్లో సొంతింటి సంతోషం కనిపించేలా చేపట్టిన ఈ కార్యక్రమం పట్టణ గృహ నిర్మాణ రంగంలో కీలక ముందడుగుగా నిలిచింది.



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై ఉస్మానియా యూనివర్సిటీలో అవగాహన కార్యక్రమం

హెచ్ఐవీ నివారణపై యువతకు దిశానిర్దేశం.. అపోహలు, వివక్షకు దూరంగా ఉండాలని పిలుపు



హైదరాబాద్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏ+ూూజూ), ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 28న విశ్వవిద్యాలయంలోని టాగోర్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది."ఱుఅఽఅఅస్త్ర్ూ×ణూ క్ష్ుఖీఁం ఽఱ్ష్ట్ర్ూఽఎవం 2026" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య అవగాహన, సామాజిక బాధ్యతలో ముందుండాలని, సమాజంలో ఆరోగ్య చైతన్యం తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు.ఏ+ూూజూ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ విద్యాసాగర్ మాట్లాడుతూ హెచ్ఐవీ నివారణ, సకాలంలో పరీక్షలు చేయించుకోవడం, సరైన వైద్య చికిత్స పొందడం వంటి అంశాలపై వివరించారు.

పచ్చదనానికి ప్రాధాన్యత ఇచ్చే కాలనీలకే అభివృద్ధి పనుల్లో తొలి అవకాశం

ప్రతి ఇంటి ముందు మొక్క నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

టీచర్స్ కాలనీలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



హమారా వరంగల్ | వరంగల్

వరంగల్, నవంబర్ 28: ప్రజల భాగస్వామ్యం, సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమవుతాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ప్రతి ఇంటి ముందు కనీసం ఒక మొక్క నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 60వ డివిజన్ వడ్డేపల్లి టీచర్స్ కాలనీలో సుమారు రూ. 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీవాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న రహదారులు, డ్రైనేజీ సమస్యలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీల నిర్మాణమే కాదని, పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణం కూడా అభివృద్ధిలో భాగమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించే కుటుంబాలు, పచ్చదనాన్ని పెంపొందించే కాలనీలకు ఇకపై నియోజకవర్గంలో చేపట్టే నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల కేటాయింపులో తొలి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.కాలనీ సంఘాలు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని సామూహిక బాధ్యతగా స్వీకరించి మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. నేటి తరాలు పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు.అలాగే నిర్మాణంలో చేపట్టే రోడ్లు, డ్రైనేజీ పనులు నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధితో పాటు పచ్చదనం, పరిశుభ్రతలోనూ ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనానికి ప్రాధాన్యత ఇచ్చే కాలనీలకే అభివృద్ధి పనుల్లో తొలి అవకాశం

ప్రతి ఇంటి ముందు మొక్క నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

టీచర్స్ కాలనీలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



హమారా వరంగల్ | వరంగల్

వరంగల్, నవంబర్ 28: ప్రజల భాగస్వామ్యం, సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమవుతాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ప్రతి ఇంటి ముందు కనీసం ఒక మొక్క నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 60వ డివిజన్ వడ్డేపల్లి టీచర్స్ కాలనీలో సుమారు రూ. 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీవాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న రహదారులు, డ్రైనేజీ సమస్యలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీల నిర్మాణమే కాదని, పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణం కూడా అభివృద్ధిలో భాగమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించే కుటుంబాలు, పచ్చదనాన్ని పెంపొందించే కాలనీలకు ఇకపై నియోజకవర్గంలో చేపట్టే నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల కేటాయింపులో తొలి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.
కాలనీ సంఘాలు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని సామూహిక బాధ్యతగా స్వీకరించి మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. నేటి తరాలు పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు.అలాగే నిర్మాణంలో చేపట్టే రోడ్లు, డ్రైనేజీ పనులు నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధితో పాటు పచ్చదనం, పరిశుభ్రతలోనూ ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొండా మురళీధర్ రావు అధ్యక్షతన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం

ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి విజయానికి కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంపై చర్చ



వరంగల్: వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అధ్యక్షతన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి సరోత్తం రెడ్డి పాల్గొనగా, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల ప్రచార కార్యాచరణ, పట్టభద్ర ఓటర్లను కలుపుకొని ముందుకు వెళ్లే అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల సన్నద్ధతపై చర్చిస్తూ, పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువ నాయకుడు రవిచంద్ర మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

చిలుపూర్‌లో రవిచంద్ర పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే.. కుటుంబ సభ్యులకు పరామర్శ

చిలుపూర్, నవంబర్ 28:



జనగామ జిల్లా చిలుపూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు నారగోని రవిచంద్ర మృతి పట్ల జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. శనివారం చిలుపూర్‌లోని రవిచంద్ర నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా రవిచంద్రతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, ప్రతి ఎన్నికలోనూ, పార్టీ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొన్న నిబద్ధత కలిగిన యువ నాయకుడని కొనియాడారు.తనతో కలిసి అనేక రాజకీయ కార్యక్రమాల్లో పనిచేసిన రవిచంద్ర చిన్న వయసులోనే మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావ, ప్రజలతో కొనసాగించిన అనుబంధం ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.రవిచంద్ర మృతి బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా తనకు కూడా తీరని లోటని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.రవిచంద్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

ఎల్లబోయిన చంద్రమోహన్ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న రావు పద్మ



వరంగల్: ఖిలా వరంగల్ మధ్యకోటకు చెందిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి ఎల్లబోయిన చంద్రమోహన్ నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకురాలు రావు పద్మ హాజరై, నూతన గృహంలోకి అడుగుపెట్టిన చంద్రమోహన్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని రావు పద్మ ఆకాంక్షించారు.

మినీ మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

భవిష్యత్ జాతరలను దృష్టిలో ఉంచుకొని శాశ్వత మౌలిక వసతులు కల్పించాలి: మంత్రి సీతక్క

హమారా వరంగల్ | ములుగు



ములుగు: మినీ మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ జాతరకు తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. ప్రస్తుత జాతర అవసరాలకే పరిమితం కాకుండా భవిష్యత్ జాతరలకు కూడా ఉపయోగపడేలా శాశ్వత మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తాడ్వాయి మండలం మేడారంలోని హరిత హోటల్‌లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సమ్మక్క--సారలమ్మ మినీ మేడారం జాతర నిర్వహణ, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు.జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రహదారుల విస్తరణ, శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.జాతర అభివృద్ధి పనులు తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం కాకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలే సమసమాజ నిర్మాణానికి మార్గదర్శకం: బండారు దత్తాత్రేయ



హైదరాబాద్, నవంబర్ 28: మహాత్మా జ్యోతిరావు ఫూలే 136వ వర్ధంతి సందర్భంగా అంబర్‌పేటలోని ఆయన విగ్రహానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. సమాజంలోని అణగారిన వర్గాలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే అని కొనియాడారు. కుల వివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలో సమానత్వం సాధించడానికి విద్యే ప్రధాన ఆయుధమని చాటిచెప్పారని పేర్కొన్నారు.మహిళా విద్య అభివృద్ధికి, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ఫూలే చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.
విద్య, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం పునాదులుగా సమాజాన్ని నిర్మించడమే మహాత్మా జ్యోతిరావు ఫూలేకు మనం అందించే నిజమైన నివాళి అని దత్తాత్రేయ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ. అజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కన్నె రమేష్ యాదవ్, వనం రమేష్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియాలో ఘనంగా కేసీఆర్ దీక్షా దివస్ వేడుకలు

తెలంగాణ ఉద్యమ చరిత్రను స్మరించుకున్న ప్రవాస తెలంగాణీయులు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష కీలక మలుపు: అనిల్ బైరెడ్డి

ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు డా. హరి రమాదేవి



మెల్బోర్న్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2009 నవంబర్ 29న చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా నిర్వహించే దీక్షా దివస్ వేడుకలను ఆస్ట్రేలియాలో ఎన్నారై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోషించిన కీలక పాత్రను ప్రవాస తెలంగాణీయులు స్మరించుకున్నారు.

ఎన్నారై బీఆర్ఎస్ ఆస్ట్రేలియా వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ బైరెడ్డి మాట్లాడుతూ, నవంబర్ 29 తెలంగాణ చరిత్రలో మరచిపోలేని రోజని, కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కీలక మలుపు తిరిగిందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను జాతీయ స్థాయిలో బలంగా వినిపించిన చారిత్రాత్మక ఘట్టం దీక్షా దివస్ అని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకురాలు డా. హరి రమాదేవి మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, యువత, ప్రజాసంఘాలు చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆమె ప్రస్తావించారు. విదేశాల్లో ఉంటూ కూడా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, సంస్కృతి సంప్రదాయాలను కొనసాగిస్తున్న ప్రవాస తెలంగాణీయుల సేవలను అభినందించారు. ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్తున్న అనిల్ బైరెడ్డి బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం నవంబర్ 29న కరీంనగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా నిర్వహించనున్న దీక్షా దివస్ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటుతూ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనిల్ బైరెడ్డి, రమేష్ బాబు హరి, సత్య గుండా, రవీందర్ చుక్క, రాహుల్ నాడిదే, దీపక్ హరి, ప్రవీణ్, పవన్ రెడ్డి, నవీన్, కుల్విందర్ బజ్వా, శ్యామ్ లింగంపల్లి, రఘు, శిరీష, దీప్తి, సతీష్ మాచర్ల, కవల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట బాపూజీనగర్‌కు గర్వకారణంగా బండారి రమ్య..

కాకతీయ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధన

ఎం.ఏ. ఇంగ్లీష్‌లో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచిన రమ్య.. గవర్నర్ శివప్రతాప్ శుక్లా చేతుల మీదుగా బంగారు పతకం అందజేత



వరంగల్: కాజీపేట బాపూజీనగర్‌కు చెందిన బండారి రమ్య కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. ఇంగ్లీష్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. 2023 విద్యా సంవత్సరానికి మొదటి ప్రయత్నంలోనే ప్రథమ శ్రేణితో అత్యధిక మార్కులు సాధించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపికయ్యారు. బండారి నర్సింగరావు కుమార్తె అయిన రమ్యకు నవంబర్ 28, 2026న కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 24వ స్నాతకోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శ్రీ శివప్రతాప్ శుక్లా చేతుల మీదుగా బంగారు పతకం, అవార్డు సర్టిఫికెట్ అందజేశారు. శ్రీ దుగ్గిశెట్టి కిష్టయ్య, శ్రీమతి మనెమ్మ మెమోరియల్ గోల్డ్ మెడల్‌ను ఎం.ఏ. ఇంగ్లీష్‌లో మొదటి ప్రయత్నంలోనే అత్యధిక మార్కులు సాధించిన మహిళా అభ్యర్థికి ప్రదానం చేస్తారు. కాజీపేట ప్రాంతానికి చెందిన రమ్య విశ్వవిద్యాలయ స్థాయిలో బంగారు పతకం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, స్థానికులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చని నిరూపించిన రమ్య విజయం విద్యార్థినులకు స్ఫూర్తిదాయకం. కాజీపేట బాపూజీనగర్‌కు ఆమె గర్వకారణంగా నిలిచారు. హమారా వరంగల్ తరఫున బండారి రమ్యకు హృదయపూర్వక అభినందనలు.

ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం...

వరంగల్‌లో కాంగ్రెస్ 'ఓట్ బచావో -- దేశ్ బచావో' క్లస్టర్ సమావేశం

ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలి.. అర్హులైన ఒక్క ఓటరు పేరు తొలగినా సహించేది లేదు: ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

I AM VOTE RAKSHAK యాప్‌పై కార్యకర్తలకు దిశానిర్దేశం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



హనుమకొండ/వరంగల్, నవంబర్ 28: ఓటు హక్కు పరిరక్షణ, ఓటర్ల జాబితా సవరణ, పార్టీ క్షేత్రస్థాయి బలోపేతమే లక్ష్యంగా హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో' ఫేజ్-3 వరంగల్ క్లస్టర్ సమావేశం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు ఎండీ అయ్యూబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ కె.బి.ఆర్. నాయుడు, టీపీసీసీ కోఆర్డినేటర్లు అరికెల నర్సారెడ్డి, దుద్దిళ్ల శ్రీనుబాబు, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా కాంగ్రెస్ శ్రేణులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ASDD (Absent, Shifted, Dead, Duplicate) జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున కూడా తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు 'I AM VOTE RAKSHAKμయాప్‌పై కార్యకర్తలకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవడంతో పాటు, తొలగించబడిన పేర్ల పునరుద్ధరణకు ఱుఎజశీవఱుఎ-ంఫ్ఱుఎ.అఅ వెబ్‌సైట్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, ఇందిరమ్మ చీరలు వంటి సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు రూపొందించిన కార్యాచరణను క్రమశిక్షణతో అమలు చేయాలని స్పష్టం చేశారు. ఏఐసీసీ అబ్జర్వర్ కె.బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓటు రక్షకుడిగా పనిచేయాలని కోరారు. టీపీసీసీ కోఆర్డినేటర్లు అరికెల నర్సారెడ్డి, దుద్దిళ్ల శ్రీనుబాబు బూత్ స్థాయి కమిటీల పనితీరుపై దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్ మేరా కోఆపరేటివ్ ఛైర్మన్ సంగ వెంకటరాజం, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అనుబంధ సంఘాల నాయకులు, మూడు నియోజకవర్గాల మండల, డివిజన్ అధ్యక్షులు, బూత్ స్థాయి ఏజెంట్లు (దీూూలు), క్లస్టర్ ఇన్‌ఛార్జులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక సమానత్వమే పూలేకు మనమిచ్చే నిజమైన నివాళి

విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పూలే చేసిన పోరాటం చిరస్మరణీయం: దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే దేశ సామాజిక చరిత్రలో చెరగని ముద్ర వేశారని అన్నారు. అణగారిన వర్గాలకు విద్యను అందించడం, మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళా విద్యాభివృద్ధికి పూలే చేసిన సేవలు భారత సమాజంలో గొప్ప మార్పునకు పునాది వేశాయని గుర్తుచేశారు. సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం సాధించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. పూలే ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వివక్షలేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ.. రికార్డులు, పెండింగ్ కేసులపై అధికారుల సమీక్ష

కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి.. ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి



కాజీపేట, నవంబర్ 27: కాజీపేట పోలీస్ స్టేషన్‌లో 2026 వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని నిర్వహణ, రికార్డులు, కేసుల దస్త్రాలు, వివిధ రిజిస్టర్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదైన పెండింగ్ కేసుల పురోగతి, దర్యాప్తు స్థితిగతులు, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ తీరును సమీక్షించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పురోగతి సాధించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే స్పందించాలని, బాధితులకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. విధుల నిర్వహణలో అప్రమత్తత, క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

చిన్నారి శ్రీకరి వైనవి రెడ్డి పుట్టినరోజు వేడుకలకు హాజరైన జంగా సుజాత రాఘవరెడ్డి

తంగేడు రిసార్ట్స్‌లో అంగరంగ వైభవంగా తొలి పుట్టినరోజు వేడుకలు.. చిన్నారిని ఆశీర్వదించిన జంగా సుజాత



వరంగల్, నవంబర్ 28: చిన్నారి గౌరు శ్రీకరి వైనవి రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఓఆర్ఆర్ సమీపంలోని ఎలుకుర్తి రోడ్డులో ఉన్న తంగేడు రిసార్ట్స్‌లో శనివారం ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. తుమ్మల కృష్ణారెడ్డి గారి మనుమరాలైన చిన్నారి శ్రీకరి వైనవి రెడ్డి పుట్టినరోజు వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సతీమణి శ్రీమతి జంగా సుజాత రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆప్యాయంగా ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి శ్రీకరి వైనవి రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఉన్నత విద్యాభ్యాసంతో జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సందడి మధ్య జరిగిన ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారి తొలి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జంగా సుజాత రాఘవరెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కాకతీయుల గడ్డపై గవర్నర్‌కు ఘన స్వాగతం..

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ

కాకతీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి హాజరయ్యేందుకు వరంగల్‌కు చేరుకున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లావరంగల్: కాకతీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వరంగల్ నగరానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లాకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. నగరంలోని ఎన్టీ అతిథి గృహం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి, వరంగల్ నగరానికి విచ్చేసినందుకు అభినందనలు తెలియజేశారు. కాకతీయుల చారిత్రక వారసత్వానికి నిలయమైన వరంగల్ నగరంలో కాకతీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం నిర్వహించడం విద్యార్థులు, విద్యావేత్తలకు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. గవర్నర్ పర్యటన నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.